01ATP17F_01ATP17F.qxd 17-10-2023 PM 10:58 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 18 అక్టోబర్ 2023 పేజీలు : 04





❖ జిమ్నాస్టిక్స్‌లో స్టేట్ ఛాంపియన్
❖ 3 బంగారు, 1 కాంస్య పతకాలతో సత్తా
❖ తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే సాధించా
❖ ఒలంపిక్స్ ప్రాతినిధ్యం లక్ష్యం

## కర్ణాటకలో మెరిసిన
# తెలుగు తేజం..రియా

**హిందూపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

కర్ణాటకలో మన తెలుగుతేజం రియా జిమ్నాస్టిక్స్‌లో విజయ దరహాసం చేసింది. జిమ్నాస్టిక్స్ స్టేట్ లెవల్ సిఎం కప్ ఛాంపియన్ షిప్ సాధించి విజయభేరి మోగించింది. కర్ణాటక రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ సిఎం కప్ ఛాంపియన్‌షిప్ 2023 పోటీల్లో శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ వైసిపి ముఖ్యనేత చల్లాపల్లి బాబురాజేంద్రప్రసాద్‌రెడ్డి (బాబురెడ్డి), ఉమాశ్రీల కుమార్తె 7వ తరగతి చదువుతున్న రియా ఈ అద్భుతమైన ఘనతను సాధించింది. జీవితంలో ఏదైనా సాధించాలన్న తపన, అంకితభావం వుంటే విజయం నీ వెంట వుంటుందనడానికి అత్యద్భుతమైన ఈ ప్రదర్శన ఉదాహరణగా చెప్పవచ్చు. బెంగుళూరులోని నేషనల్ పబ్లిక్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న రియా తన విద్యతో పాటు తనకెంతో ఇష్టమైన జిమ్నాస్టిక్స్‌పై ఎంతో ఆసక్తి పెంచుకుంది. దాదాపు మూడేళ్లుగా జిమ్నాస్టిక్స్-ఆర్టిస్టిక్‌లో శిక్షణ పొందుతోంది. గత ఏడాది నేషనల్ లెవెల్ సబ్ జూనియర్ అండర్-12 విభాగంలో ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించగా అందులో కర్ణాటక తరుపున రియా ప్రాతినిథ్యం వహించడంతో ఆ రాష్ట్రం నేషనల్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది దసరా ఉత్సవాల సందర్భంగా మైసూరులో ఈనెల 11 నుండి 14వతేదీ వరకు చాముండి విహార్ స్టేడియంలో రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలు నిర్వహించారు. ఓపెన్‌ఏజ్ క్యాటగిరి కింద జరిగిన ఈ పోటీల్లో బెంగుళూరు డివిజన్, కల్బుర్గి డివిజన్ తుంకూరు డవిజన్ తదితర డివిజన్ల నుండి 300మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ పోటీల్లో కల్బుర్గి డివిజన్ తరుపున మహిళల విభాగం నుండి బరిలో దిగిన రియా సీనియర్ క్రీడాకారుల కన్నా అత్యున్నత ప్రదర్శనతో పైచేయి సాధించి క్రీడా విశ్లేషకులను సైతం సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. ఆర్టిస్టిక్‌లో ఫ్లోర్, అనివాన్ బార్ విభాగాల్లో గోల్డ్ మెడళ్లు, వాల్ట్ నందు కాంస్య పతకం సాధించింది. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌గా నిలవడంతో మరో బంగారు పతకం కూడా ఆమె సొంతమైంది. 13 ఏళ్ల వయసులోనే ఈ ఘనత సాధించడం మన ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి కూడా ఎంతో గర్వకారణమని ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా రియా మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాను జిమ్నాస్టిక్‌లో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వగలిగామని ఆనందం వ్యక్తం చేశారు. తన లక్ష్యం గురించి మాట్లాడుతూ ఒలంపిక్స్‌లో మాతృదేశం తరుపున ప్రాతినిథ్యం వహించి గోల్డ్ మెడల్ సాధించాలన్నదే తన డ్రీం అన్నారు.


అమ్మ నాన్నలు ఉమ, బాబురెడ్డిలతో


స్టేట్ ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిన దృశ్యం

# సజావుగా ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమం నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఒ కార్యాలయం కాంపౌండ్‌లో వున్న ఈవిఎం గోడౌన్‌లో ఈవిఎంలు, వివి ప్యాట్స్‌ల ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ నెల 16వతేదీ ఫస్ట్ లెవల్ చెకింగ్ కార ్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగిందని, నవంబర్ 10వతేదీ వరకు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార ్యక్రమంలో ఫస్ట్ లెవల్ చెకింగ్ స్పెషల్ ఆఫీసర్ రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

# ప్రజారోగ్యానికి జగనన్న భరోసా

మంత్రి ఉషాశ్రీచరణ్


మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బోరంపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండల పరిధిలోని బోరంపల్లి గ్రామంలో నిర్వహించడం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించిన మందులను సైతం ఉచితంగా అందిస్తున్నారన్నారు. అనంతరం మంత్రి అక్కడికి వచ్చిన ప్రజల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. అక్కడ ఏర్పాటు చేసిన మెరుగైన, పౌష్టికాహార స్టాల్స్‌ను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వృద్దులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో
# రోడ్లు, విద్యుత్, నీటి వసతులు ఎక్కడ..?


మాట్లాడుతున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

- అప్పులు చేసి నూతనంగా నిర్మించిన గృహాలు..
- నూతన గృహాలకు అందని బిల్లులు
- స్పందనలో విన్నవించిన స్పందించని స్పందన..
- చోద్యం చూస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు
- చేతగాని ప్రభుత్వం జగన్ ప్రభుత్వం
- టిడిపి సీనియర్ నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి


ఇళ్ల నిర్మాణమే పూర్తి అయిన అందని బిల్లులు


నీటి విద్యుత్ రోడ్ల వసతులు నోచుకోని జగనన్న కాలనీ

**అనంతపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త బ్యూరో**

గుంతకల్ నియోజకవర్గంలోని మండలాలలో జగనన్న కాలనీలో నిర్మిస్తున్న కాలనీకి రోడ్ల వసతి, విద్యుత్ వసతి, నీటి వసతులు లేక ఇబ్బంది పడుతూ అప్పొసొప్పో చేసుకుని ఇల్లు నిర్మించినప్పటికీ బిల్లులు పడక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పెరుమాళ్ల జీవానందరెడ్డి వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రశాంతంగా ఉన్న ప్రజలను మీకు ఇల్లు మంజూరు అయిందని హౌసింగ్ అధికారులు ప్రజల చేత బలవతంగా నూతనంగా ఇల్లు కట్టే వరకు ఇబ్బందులు పెట్టి ఇల్లు నిర్మించాక బిల్లులు ఆ ఇంటి యజమానులకు అందలేదన్నారు. కలెక్టర్ కార్యాలయంలోనైనా న్యాయం జరుగుతుందని కలెక్టర్ దృష్టికి నూతనంగా నిర్మించిన (పూర్తి అయిన) ఇల్లుకు బిల్లులు పడలేదని స్పందనలో పలుమార్లు అర్జీ పెట్టుకున్న అర్జీదారులకు స్పందన కరువైందని ఇదేనా స్పందన అంటే ఎద్దేవా చేశారు. ఆర్భాటానికి చెప్పుకోవడానికి తప్ప ప్రజలకు న్యాయం చేసే విధంగా స్పందన లేదన్నారు. ఇంత వరకు పలు చోట్ల జగనన్న కాలనీకి రోడ్లు వసతి నీటి వసతి, విద్యుత్ వసతి, లేకపోయినప్పటికీ, వర్షం వస్తే మోకాళ్ల లోతులో నీరు ప్రవహిస్తున్నప్పటికీ, కరెంటు లేక చీకట్లోనే వారి ఇంటి పనులు కొనసాగిస్తూ, నీరు లేక నగదు పెట్టి ట్యాంకర్లతో నీళ్ల తోలుకుంటూ ప్రజలు ఇబ్బందులు పడుతూ ఇల్లు నిర్మించుకుంటే ఆ ఇంటి బిల్లులు ఇంత వరకు పడకపోవడం సిగ్గుచేటన్నారు. కొన్ని గ్రామాలలో ఇల్లే నిర్మించలేదన్నారు. చేతకాని ప్రభుత్వం, జగన్ ప్రభుత్వమన్నారు. స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులు, ఆర్భాటంగా చెప్పుకుంటున్న జగనన్న కాలనీ అంటే ఇదేనా అన్నారు. చేసేది గోరంత చెప్పేది కొండంత ఆర్భాటమే తప్ప అభివృద్ధి లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి బిల్లులు అందేలా చూడాలని లేని పక్షంలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

# దేశానికే ఆదర్శం.. జగనన్న ఆరోగ్య సురక్ష

- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి


వృద్దురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఆదిమూర్తి నగర్, అశోక్ నగర్‌లతోపాటు అనంతపురం రూరల్ పంచాయితీలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ అందిస్తున్న వైద్య సేవలపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా ఆరోగ్యంతోపాటు విద్యాభివృద్ధికి అత్యధికప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అందులోభాగంగా నాడునేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలతోపాటు ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేస్తూ వాటిలో మౌలిక వసతులు పెంపొందిస్తూ కార్పోరేట్ సంస్థలకు ధీటుగా తీర్చి దిద్దుతున్నారని కొనియాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు ఎంతో దోహద పడుతోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పోరేటర్లు సైఫుల్లా బేగ్, ముంతాజ్‌బేగం, జయమ్మ, వెంకటరమణ, రూరల్ సర్పంచు ఉదయ్, ఉపసర్పంచు సుమిత్ర, ఎంపిటిసి ఆశాజ్యోతి, పంచాయితీ కార్యదర్శి ముత్యాలు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్నను చేద్దాం


బ్రోచర్లను అందిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**నార్పల రూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అందరికి సంక్షేమ ఫలాలు అందాయని ఎమ్మెల్యే జొన ్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మాలవాండపల్లి, కమ్మకొట్టాలు, గొల్లపల్లి, సిద్దరాచర్ల, బోయకొట్టాల, దుర్గం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార ్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జెడ్‌పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా అందిస్తున్న లబ్దిని ప్రజలకు వివరిస్తూ బుక్ లెట్లు పంపిణీ చేశారు. స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వానికి ఎలాంటి కుల, మత, వర్గ, పార్టీలకు తావులేదన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్న ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు. వైసిపి నాలుగేళ్ల పాలనంలో ఒక లబ్దిదారు అయిన సాకే పద్మావతికి రైతు భరోసా ద్వారా 34 వేల రూపాయలు, వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా 1,13,500, జగనన్న అమ్మఒడి ద్వారా 55 వేలు, వైఎస్ఆర్ బీమా ద్వారా 5 లక్షలు, మొత్తం 7 లక్షల వరకు లబ్ది చేకూరిందని సాకే పద్మావతి తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, ఎంఎస్ఎంఇ రాష్ట్ర డైరెక్టర్ నిట్టూరు రఘునాథరెడ్డి, జెడ్‌పివైస్‌చైర్‌పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ, సొసైటీ బ్యాంకు చైర్మన్ లోకనాథరెడ్డి, మిద్దె కుళ్లాయప్ప, దుర్గం సర్పంచు సాకే రామాంజినేయులు, వైసిపి నాయకులు మిద్దె కుళ్లాయప్ప, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 17-10-2023 PM 10:34 Page 1



## 19న తాడిపత్రిలో జరుగుతున్న పండ్ల తోటల రైతు సంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త**


బిహెచ్.రాయుడు

మండల కేంద్రంలో విలేకరులతో ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్.రాయుడు సిఐటియు జిల్లా నాయకులు బి.అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు 30 లక్షల ఎకరాలలో ప్రజలు మామిడి చీనీ అరటి నిమ్మ దానిమ్మ బొప్పాయి జామ, సపోట డ్రాగన్ ఖర్జూర పుచ్చకాయ లాంటి అనేక రకాల పండ్ల తోటలు సాగు చేస్తున్నారు. ప్రధానంగా అనంతపురం సత్యసాయి జిల్లా చిత్తూరు తిరుపతతి కడప అన్నమయ్య కర్నూలు నంద్యాల నెల్లూరు ప్రకాశం ఎన్టీఆర్ ఏలూరు తూర్పు గోదావరి విజయగనం వంటి 14 జిల్లాల్లో లక్షల మంది రైతులు విస్తారంగా పండ్ల తోటలు సాగు చేస్తున్నారు. అందుకే పండ్ల తోటలో రైతులకు వారి సమస్యలను ప్రత్యేకంగా ఐక్యం చేసేందుకు పళ్ల తోటలో రైతులు అండగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర సదస్సు నిర్వహించేందుకు రాష్ట్ర కమిటీ పూనుకున్నది. ఈ సదస్సు ద్వారా పండ్ల తోటలో రైతులు ఎదుర్కొంటన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రజల ఆరోగ్య రక్షణకే జగనన్న ఆరోగ్య సురక్ష -ఎంపిపి

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 17 ప్రభాతవార్త,**


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి

మండలంలోని భైరవానితిప్ప గ్రామ పంచాయితీలో మంగళ వారం సర్పంచ్ శెట్టిగారి మంజునాథ, ఎంపిటీసి నగేష్ అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం మన ప్రియతమనేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భాధ్యతగా తీసుకొని ప్రజల ఆరోగ్యంను క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వారికి తగిన వైద్యం అందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమంలో ప్రజలకు వైద్యం అందించామని అన్నారు. అనంతరం ఎంపిడీఓ దాసానాయక్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమంను క్షేత్రస్థాయిలో విజయవంతం చేసిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఐసిడియస్ సూపర్‌వైజర్ రామాంజినమ్మ మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టే భాధ్యత ప్రతిఒక్కరిపై వుందని అన్నారు. అనంతరం బాల్యవివాహాలపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కన్వీనర్ బసవరాజు మాట్లాడుతూ ప్రజల మనిషిగా ప్రజల ఆరోగ్యం తన భాధ్యతగా తీసుకొని ఇంటింటికి వైద్యబృంధంను పంపి క్షేత్రస్థాయిలో ప్రజలకు వైద్యం అందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష అన్నారు. అనంతరం అగన్‌వాడి సిబ్బంది గర్భవతులకు తీసుకోవాల్సిన పౌష్టికాహార స్టాల్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అల్తఫ్, మాజి ఎంపిటీసి లోకేష్, వైస్ సర్పంచ్ నీలేష్, పంఛాయితీ కార్యదర్శి అనీల్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం

**శెట్టూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త**


వ్యవసాయ అధికారిని నిలదీస్తున్న ప్రజా ప్రతినిధులు

మండల సర్వ సభ్య సమావేశం సమావేశ భవనం లో ఎంపిపి అధ్యక్ష తన మంగళవారం జరిగింది. మండలంలోని ప్రభుత్వ అధికారులు ఎంపిటిసిలు సర్పంచులు జడ్పిటిసి. ప్రతి ఒక్కరూ పాల్గొని, వారి పరిధిలోని సమస్యలను, వారికి ఉన్న సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వీలుగా ఈ సమావేశం ఎంతో ఉపయోగకరం కానీ ఈ సమావేశం పూర్తిగా ఎందుకు పనికిరాని విధంగా ప్రభుత్వ అధికారులు నడుచుకోవడం చాలా దురదృష్టకరమని స్థానిక ప్రజా ప్రతినిధులు చర్చించుకోవడం కొసమెరుపు. ఎందుకంటే ఈ మండలంలో పూర్తిస్థాయిగా సచివాలయ సిబ్బంది కొరత చాలా వరకు ఉన్నది. అది కాక ఇక్కడ పని చేస్తున్నటువంటి వ్యవసాయ అధికారులు, వారంలో ఒకరోజు కూడా కనీసం మనం ఈ మండలంలో పని చేస్తున్నాం అనేది కూడా మరిచి పోయి విధులు నిర్వహిస్తుండటం మరింత విచారకరం. మండలంలోని పలు సమస్యలు ఎక్కడికక్కడ పుష్కర కాలం నుంచి నిలిచిపోయినా కూడా ఎవరు పట్టించుకో వడం లేదు. ఎన్నిసార్లు సర్వసభ్య సమావేశంలో విన్నవించినా కూడా ఆ సమస్యలు ఎక్కడికక్కడే నిలిచిపోయినాయి. కనీసం ఈ సర్వసభ్య సమావేశంలోనైనా అధికారులు వాటి గురించి ఆలోచించి ఆ సమస్యలు పరిష్కరిస్తున్నాయని కోరుకుంటున్నారు మండలంలోని ప్రజలు.

## శ్రీఅన్నపూర్ణదేవి అలంకరణలో దుర్గమ్మ

**లేపాక్షి, అక్టోబర్ 17 ప్రభాతవార్త**


అన్నపూర్ణదేవి అలంకరణలో దుర్గమ్మ

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా పాపనాగేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో వెలసిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా మంగళవారం శ్రీఅన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం దుర్గాదేవి, వీరభద్రస్వామికి ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ, శ్రీనివాసులు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవికి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆంధ్ర, కర్ణాటకకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీవారి నూతన రథం తయారీకు రూ.87.93 లక్షలకు చేరిన విరాళాలు

**- పెన్నహోబిళం ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్**

**ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి వారి నూతన రథం తయారీకు ఇప్పటి వరకు స్వామివారి భక్తుల నుండి 87,93,383 రూపాయలు విరాళాలు అందాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులకు వివరాలు వెల్లడించారు. తాజాగా 20 మంది భక్తులు 8,41,698 రూపాయలు అందించారన్నారు. ఇందులో చెన్నైకు చెందిన శ్రీరంగం మిల్క్ ప్రొడక్ట్స్ వారు 5 లక్షల రూపాయలు, బళ్లారికు చెందిన బి.ఉమాశంకర్ ఒక లక్ష రూపాయలు, మతేహళ్లికు చెందిన యం.జి.జయరామిరెడ్డి 51,101 రూపాయలు, బెంగళూరుకు చెందిన టి.నారాయణప్ప అండ్ సన్స్ 30,000 రూపాయలు, ఎస్.క్రిష్ణ 25,000 రూపాయలు, ధర్మవరంకు చెందిన ఇ.లిఖిత్‌క్రిష్ణసాయి 25,000 రూపాయలు, ఉరవకొండకు చెందిన జి.కిషోర్ 15,000 రూపాయలు, ఆర్.కొట్టాలకు చెందిన జి.వెంకటరత్నచౌదరి 11,000 రూపాయలు, ధర్మవరంకు చెందిన దామోదర స్కిల్ క్రియేషన్స్ వారు, చిత్రదుర్గకు చెందిన యం.కె.పద్మనాభరెడ్డిలు 10,116 రూపాయల చొప్పున, ఆమిద్యాలకు చెందిన టి.హనుమంతప్పశెట్టి 10,000 రూపాయలు, అనంతపురంకు చెందిన వై.ఆదిశేషయ్య, మధురైకు చెందిన ఎస్.సాయిప్రసన్నలు 10,000 రూపాయలు చొప్పున అందించారన్నారు. బళ్లారి జి.చంద్రశేఖర్‌రెడ్డి 8,000 రూపాయలు, హైదరాబాద్‌కు చెందిన యం.చంద్రకళ 5,116, అనంతపురంకు చెందిన బి.ఓబన్న, తాడిపత్రికి చెందిన యం.చంద్రుడు 5,016 రూపాయలు, బెంగళూరుకు చెందిన జె.మనోజ్ 5,001 రూపాయలు, హైదరాబాద్‌కు చెందిన యం.సాయి లిఖిత్ 5,000 రూపాయలు, గుంతకల్లుకు చెందిన యు.గోరంట్లప్ప 1,116 రూపాయలు అందించారని ఈఓ వివరించారు.

# సురక్షతో అందరికి ఉచిత వైద్యం




సమావేశంలో మట్లాడుతున్న వైకాపా మండల కన్వీనర్ , సమావేశంలో మట్లాడుతున్న సర్పించి

**డి.హిరేహాళ్ అక్టోబరు 17 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో అన్ని సామాజిక వర్గాల వారికి ఉచిత వైద్యం అందించడం ప్రజల కు శుభపరిణామమని వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి అభిప్రాయం వ్యక్తం చేశారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలం సోమలాపురం సచివాలయం ఆవరణలో ఎంపీడీఓ భాస్కర్ బాబు సర్పంచి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటుచేసి సమావేశం నిర్వహించారు. ఈ సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంగా ఉండాలన్న సదుద్దేశంతోనే సి.ఎం. జగనన్న ఆరోగ్య సురుక్ష శిబిరాలు ఏర్పాటు చేయించి ప్రత్యేక నిపుణులైన వైద్యులచే రోగులకు పరీక్షలు చేయిస్తున్నారన్నారు. ప్రజల అభివృద్ధి చెందాలంటే ముఖ్యంగా విద్య, వైద్యం వారికి అందుబాటులోకి తేవాలన్న సంకల్పంతో సురక్షకార్యక్రమంకు శ్రీకారం చుట్టి ప్రజల వద్దకే వైద్యులను పంపుతున్నారని ఆయన కొనియాడారు. సి.ఎం.సంకల్పానికి ప్రజలందరు అండగా నిలవాల్సి సమయం ఆసన్నమైందని ఇది ప్రజలందరు గుర్తించి ఆయనకు ఆయన పరివారంకు తోడుగా నిలువాలని తెలిపారు.

**సురక్ష ఎంతో ప్రతిష్టాత్మకం...సర్పంచి**

జగనన్న ఆరోగ్య సురక్ష ఎంతో ప్రతిష్టాత్మకంగా మన సి,ఎం. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టారని ప్రజలు ఈ శిబిరంకు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సోమలాపురం సర్పంచి సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఇందులో పరీక్షలు చేయించుకున్న వారికి ఎవైనా ఆరోగ్య సమస్యలున్నట్లు వైద్యులు నిర్ధారిస్తే మెరుగైన వైద్యం కోసం అన్ని సౌకర్యాలనున్న ఆసుపత్రులకు రెఫర్ చేస్తారాన్నారు. వివిధ వ్యాధుల బారిన పడినవా రు వ్యాధి నయం కోసం వేలాది రూపాయలు వెచ్చించి అప్పులపాలె కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకోరాదన్న మంచి అభిప్రయంతో సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిన ఘనత మన సి.ఎం.కు దక్కుతుందని ఆయన చెప్పారు. డి.హిరేహాళ్ పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రవణ్‌కుమార్ మాట్లాడుతు సురక్ష శిబిరంలో 289 మంది రోగనిర్ధారణ పరీక్షలు చేయించుకున్నారని తెలి పారు. వైద్యులు నజనీన్, జశ్వంత్, ఉమామహే శ్వర్, మోహన్‌సాయి వైద్య సేవలు అందించారని


పరీక్షలు చేస్తున్న దృశ్యం

పరీక్షల్లో నిర్ధారించిన వ్యాధులకు సరిపడా మందులు, మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలనాధికారి బలరాంరావు, కార్యదర్శి రాజు, ఎంపిహెచ్ ఈఓ ఖాదర్, సూపర్‌వైజర్ జి.శాంతకుమారి, ఐసిడీఎస్ సూపర్‌వైజర్ బేబి, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, వలంటీర్లు, వైకాపా జిల్లా ఉపాఅధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి, సర్పంచి మల్లికార్జున, ఉపసర్పంచి ప్రభాకర్, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్, వైకాపా నాయకులు మేగనాథ్‌రెడ్డి, వి.ట.హనుమంతరెడ్డి, నాగయ్య, ఖాశీంపీర, గుడ్డం రవి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటి

**డి.హిరేహాళ్ అక్టోబరు 17 ప్రభాతవార్త**


భవిష్యత్తుకు గ్యారెంటితో ఇంటింటికి తెదేపా నాయకులు

వ రా జీ ముఖ్యమంత్రి తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తోనే భవిష్యత్తుకు గ్యారెంటి అంటూ తెదేపా నాయకులు కార్యకర్తలతో కలసి భవిష్యత్తుకు గ్యారెంటి–ఇది బాబు గ్యారెంటి కార్యక్రమంతో తెదేపా నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తున్నారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలం ఓబుళాపురం గ్రామంలో తెదేపా నాయకులు ఇంటింటికి తిరిగి చంద్రబాబు చిత్రపటం ఉన్న భవిష్యత్తుకు గ్యారెంటి–ఇది బాబు గ్యారెంటి అంటు బాబు ప్రమాణ పత్రంలోని అంశాలను వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలో పనిలో పనిగా అధికార వైకాపా చంద్రబాబునాయుడు పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపి ఆయన అనారోగ్యానికి కారకులయ్యారని ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాకు అండగా నిలచి సమర్థవంతమైన సుపరిపాలనకు అండగా నిలిచి చంద్రబాబు ను మరోమారు ముఖ్య మంత్రినిచేసి నవ్యాంధ్ర నిర్మాణానికి చేయూతనివ్వాలని వారు ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ తెదేపా నాయకులు కె. రంగప్ప, కె.విరుపాక్షిగౌడ్, ఎం.తాయప్ప, బించి బసప్ప, బిసినెళ్ళి బసవరాజు, మంజు, తిప్పారెడ్డి పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిను కలిసిన రూరల్ సీఐ

**ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త**


మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికు పూలమొక్కను అందిస్తున్న రూరల్ సీఐ ఎన్.ప్రవీణ్‌కుమార్

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిను మంగళవారం ఉరవకొండ రూరల్ సీఐ ఎన్.ప్రవీణ్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఉదయం జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే ఇంటికు వెళ్లిన సీఐ వై.విశ్వేశ్వరరెడ్డికు పూలమొక్కను అందించారు. కొత్తగా రూరల్ సీఐ బాధ్యతలు చేపట్టడం జరిగిందని ఇందులో భాగంగానే గౌరవార్థం మాజీ ఎమ్మెల్యేను కలిసినట్లు సీఐ ఎన్.ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

## గజలక్ష్మిగా దర్శనమిచ్చిన ఉద్భవలక్ష్మి అమ్మవారు

**- భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాలు**

**ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త**


గజలక్ష్మిగా దర్శనమిస్తున్న ఉద్భవలక్ష్మి అమ్మవారు,అన్నపూర్ణదేవి దర్శనమిచ్చిన శ్రీ ఈశ్వరమ్మ అమ్మవారు,అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చిన ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారు,గాయత్రీ దేవిగా దర్శనమిచ్చిన దుర్గాభవాని అమ్మవారు

మండలంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం ఆశ్వీయుజ మాసం శుద్ధ తదియ మంగళవారం 3వ రోజు అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వగా అమ్మవార్ల దివ్యమంగళ రూపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారు గజలక్ష్మి భక్తులకు దర్శనమిచ్చారు. ఉరవకొండ పట్టణంలోని ఈశ్వరమ్మ, ఉరగాద్రి చౌడేశ్వరి, బూదగవి గ్రామంలోని భగళాముఖి అమ్మవార్లు అన్నపూర్ణదేవిగా దర్శనమివ్వగా, దుర్గాభవాని అమ్మవార్లు వేదమాత గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు. భక్తులకు ఆలయ కమిటీలు తీర్థ ప్రసాదాలు అందించాయి.

## భవిష్యత్తు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ

**చిలమత్తూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త**


కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

మండలంలోని తుమ్మలకుంట గ్రామంలో మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి మహాశక్తి, అన్నదాత, యువగళం, బిసిలకు రక్షణ చట్టం, ఇంటింటికి సురక్షిత మంచినీరు, పూర్ టు రిచ్, ఈ పథకాలను వివరించి ప్రతి ఓటర్‌కు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో 10 క్లస్టర్ నందిషప్ప, అశత్థప్ప, టేకులోడు సర్పంచు భైరవరెడ్డి, ఆంజనేయులు, రామాంజి, ఓబులప్ప, రామప్ప, మల్లికార్జున, రాజశేఖర్, భాస్కర్, బ్రహ్మానందరెడ్డి, నాగేంద్ర, శ్రీనివాస్‌రెడ్డి, శీనా, రహంతుల్లా, ఆదినారాయణప్ప, విశ్వనాథరెడ్డి, రఫిక్, అల్లాజీ, చాంద్‌బాష, నరసప్ప, ఆటో రామాంజి, గంగప్ప, తుమ్మలకుంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదికాళీభగవతి అలంకారంలో వాసవిమాత

**హిందూపురం టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త**




వివిధ రూపాల్లో దర్శనమిస్తున్న అమ్మవారు

దసరా దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా మంగళ వారం పట్టణంలోని వాసవిమాత ఆలయంలో వాసవివామాత ఆదికాళీ భగవతి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా శ్రీగాయత్రి ఆలయంలో అమ్మవారికి వెన్నతో ప్రత్యేకంగా అలంకరణ చేసి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. పట్టణంలోని అమ్మవారి ఆలయాల్లో అమ్మవార్లు వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దరిశంచుకున్నారు.

## డెంగ్యూ జ్వరంతో యువకుడి మృతి

**- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు**

**ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త**


డెంగ్యూ జ్వరంతో మృతి చెందిన యువకుడు చిరంజీవి (ఫైల్‌ఫోటో)

పట్టణంలోని డ్రైవర్ కాలనీకు చెందిన ఎలువ చిరంజీవి (30) అనే యువకుడు డెంగ్యూ జ్వరంతో మృతి చెందాడు. గత నాలుగు రోజుల క్రితం అతనికి తీవ్రమైన జ్వరం రావడంతో స్థానికంగాచికిత్స చేయించుకోగా జ్వరం తగ్గకపోవడంతో వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యంకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. అక్కడ అతనికి డెంగ్యూ జ్వరంగా నిర్ధారించగా ప్లేట్‌లేట్ల సంఖ్య గణనీయంగా తగ్గిపోయి అతని పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో బెంగళూరుకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తుండగానే సోమవారం రాత్రి మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతదేహాన్ని పట్టణానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడు ఒక ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు తెలియవచ్చింది. మృతునికి అవివాహితుడుకాగా అతనికి తల్లిదండ్రులు వెల్డింగ్ నాగరాజు, నాగమ్మ, ఇద్దరు అన్నలు ఉన్నారు. నాలుగైదు రోజుల క్రిత ం వరకు ఎంతో ఆరోగ్యంగా ఉన్న యువకుడు డెంగ్యూ జ్వరంతో శవమై ఇంటికి రావడంతో కుటుంబ సభ్యులను ఓదార్చడం ఎవ్వరితరం కావడంలేదు.

## రాకెట్ల గ్రామంలో మరో ఇద్దరు చిన్నారులకు డెంగ్యూ

**- గ్రామంలో విస్తృతంగా పారిశుద్ధ్య చర్యలు**

**- సీజినల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన**

**ఉరవకొండ, అక్టోబర్ 17 ప్రభాతవార్త**


రాకెట్లలో పారిశుద్ధ్య చర్యలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని రాకెట్ల గ్రామానికి చెందిన నాలుగేళ్ల బాలురు జగన్మోహన్, ప్రవీణ్ డెంగ్యూ జ్వరం బారినపడ్డారు. ఇరువురికి తీవ్రజ్వరం వచ్చి ప్లేట్‌లేట్లు తగ్గిపోవడంతో జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా ప్రస్తుతం వారు కోలుకొంటున్నట్లు తెలియవచ్చింది. ఈ క్రమంలో మంగళవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య చర్యలు కొనసాగాయి. సర్పంచ్ శివమ్మ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది దగ్గరుండి రోడ్లపై మురుగును తొలగింపజేసి సున్నం చల్లించారు. రాకెట్ల పీహెచ్‌సీకు చెందిన ఆరోగ్య సిబ్బంది గ్రామంలో పర్యటించి సీజినల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కలి ్పంచారు. ప్రాణాంతకమైన డెంగ్యూ దోమలు మంచి నీటిలోనే పెరుగుతాయని ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. పలువురి ఇళ్లవద్ద డ్రమ్ముల్లో నిల్వఉంచిన నీటిలో దోమ లార్వాలను గుర్తించి అవి పెరుగకుండా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగభూషణ, రాకెట్ల పీహెచ్‌సీ సూపర్‌వైజర్ శేఖర్, సీఓ భగవాన్‌దాస్, ఏఎన్‌ఎం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌పిని కలిసిన శ్రీఆద్య కుటుంబీకులు

**హిందూపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త**


ఎస్‌పికి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

స్థానిక పట్టుగూళ్ల మార్కెట్ రోడ్డులో రాష్ డ్రైవింగ్ కారణంగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిన్నారి శ్రీఆద్య కుటుంబసభ్యులు ఎస్‌పి మాధవరెడ్డిని కలిశారు. వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వారు పుట్టపర్తి వెళ్లి జిల్లా ఎస్‌పిని కలిసి వినతిపత్రం అందచేశారు. హిందూపురం ప్రాంతంలో ఎక్కడ చూసినా కొందరు రాష్ డ్రైవింగ్‌లు, మోటర్‌సైకిల్ ఒక చక్రం పైకి లేపి నడపడం తదితర దుర్మార్గపు పోకడలతో ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తూ ప్రాణాలను బలి తీసుకుంటున్నారని తమ పాపను కూడా పొట్టన పెట్టుకున్నారని తీవ్ర మనోవేదన వ్యక్తం చేశారు. తమలా ఏ తల్లిదండ్రులకు కూడా కడుపుకోతకు గురికాకూడదన్నారు. తమ కుమార్తె మృతికి కారణమైన దుండగునిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి ఇలాంటి వాటిని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.

## ఆలయానికి రూ.10 వేల విరాళం

**హిందూపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త**


విరాళం అందచేస్తున్న ఆదినారాయణ

మండలంలోని పూల కుంట వద్ద నూతనంగా నిర్మిస్తున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం శిఖర నిర్మాణానికి హిందూపురం వాల్మీకి సంఘం మాజీ అధ్యక్షులు ఆదినారాయణ 10 వేల రూపాయలను విరాళంగా అందచేశారు. ఈ మేరకు మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు విరాళం ఇవ్వగా వారు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం


జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇంద్రజ

**హిందూపురం టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

పేద ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ముఖ్యలక్ష్యమని హిందూపురం మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 16వవార్డులో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంద్రజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందాలన్న ఉద్దేశ్యంతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి శ్రీకారం చుట్టారని గర్భవతులు, బాలింతలు ప్రజలకు వున్న అనారోగ్య సమస్యలు అంటు వ్యాధులు, ఆరోగ్యశ్రీ కంటి వెలుగు పథకం తదితర వ్యాధులపై జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పిల్లల్లో అనారోగ్య సమస్యలు సాధారణ ఆరోగ్య సమస్యలు వున్న వారికి మందులు, సలహాలు ఇచ్చి వ్యాధి నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజారోగ్యానికి పెద్దపీట వేయాలన్న ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు ప్రతిఒక్కరు జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ గోమాంస విక్రయాలపై చర్యలు తీసుకోండి

**హిందూపురం టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త**


కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

పట్టణంలో అక్రమంగా జరుగుతున్న గోమాంస విక్రయాలపై చర్యలు తీసుకోవాలని మంగళవారం విశ్వ హిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో హిందూపురం మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కు మార్‌కు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో అక్రమంగా నిర్వహిస్తున్న గోవధ శాలలను గోమాంస విక్రయాలను పట్టణం నుండి దూరంగా తరలించాలని డిమాండ్ చేశారు. చట్ట విరుద్ధంగా నిర్వహిస్తున్న కార్యకలాపాలపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయం ముందు నిరాహారదీక్షకు దిగుతామని అదేవిధంగా మున్సిపల్ కమీషనర్‌పై న్యాయ పోరాటానికి కూడా సిద్ధమంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్, నాగరాజు, ప్రసాద్, శ్రీనివాస్, మాధవ, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా భాగ్యలక్ష్మి

**హిందూపురం టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త**


భాగ్యలక్ష్మి

భారతీయ జనతాపార్టీ మహిళా మోర్చా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా హిందూపురం పట్టణానికి చెందిన బిజెపి నాయకురాలు భాగ్యలక్ష్మిగౌడ్‌ను ఎంపిక చేసింది. ఆ పార్టీ అధిష్టానం ఈ మేరకు మంగళవారం నియామక ఉత్తర్వులుజారీ చేశారు. రాష్ట్రస్థాయి పదవికి ఎంపికైన భాగ్యలక్ష్మిని పట్టణ బిజెపి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నన్ను రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఎంపిక చేసిన పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం మరింతగా పనిచేసి మోడి చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళతామన్నారు.

## ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సస్పెన్షన్

**కొత్తచెరువు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయిజిల్లాలోని తనకల్లు మండలం నల్లగుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న నివేదితను సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆమె ఫేస్ -2 నాడు-నేడు పనులయంత్రి అక్రమాలకు పాల్పడినట్లు రుజువైనందున విచారణ అధికారి ఆమెను సస్పెండ్ చేయడం జరిగిందని డిఇఓ తెలియజేశారు.

